క్లుప్తంగా

'పేరిశెట్ల'కు జనరంజక కవి ప్రతిభా పురస్కారం


శివకుమార్

ఇందుకూరుపేట : మండలంలోని మైపాడుకు చెందిన కవి పేరిశెట్ల శివకుమార్‌కు గుంటూరుకు చెందిన రావి రంగారావు సాహిత్య పీఠం అందజేసే జనరంజక కవి ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. 2019 నుంచి 2023 వరకు ప్రచురించిన 115 కవితా పుస్తకాలు పోటీలో నిలవగా ఆరు పుస్తకాలను పురస్కారాలకు నిర్వాహకులు ఎంపిక చేశారు. అందులో తాను రచించిన మొలగొలుకు చేను(వచన కవిత) పుస్తకానికి పురస్కారాన్ని ప్రకటించినట్లు పేరిశెట్ల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 14న గుంటూరులోని బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికలో జరిగే కార్యక్రమంలో పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు వివరించారు.

అలరించిన రాగతరంగిణి



నెల్లూరు(బృందావనం): నగరంలోని పురమందిరంలో గాయకుడు ఏసుదాస్ జన్మదిన వేడుకలను విజయ్ మ్యూజికల్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన 25 కళాసంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి కేక్‌ను కట్ చేశారు. అనంతరం రాగతరంగిణి కార్యక్రమంలో భాగంగా పాటల పోటీలు, సంగీత విభావరిని నిర్వహించారు. విజయ్ మ్యూజికల్ డ్యాన్స్ అకాడమీ నిర్వాహకుడు విజయకుమార్ శిష్యబృంద ఆధ్వర్యంలో ఔత్సాహిక కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కార్పొరేటర్ మొయిళ్ల గౌరి, మొయిళ్ల సురేష్‌రెడ్డి, ఎస్పీబీ ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల విశ్రాంత ప్రిన్సిపల్ మద్దెల సాయిబాబా, సీవీ అంకమరావు, బాబు, 25 కళాసంఘాల కన్వీనర్లు అమీర్‌జాన్, దోర్నాల హరిబాబు, హరనాథ్‌రెడ్డి, భాస్కర్, డ్యాన్స్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జమీర్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎం

నెల్లూరు సిటీ: నగరంలోని ఆర్టీసీ ఒకటో డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. యర్రబల్లికి రోజూ రెండు ట్రిప్పుల బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆ గ్రామానికి చెందిన కుమార్ కోరారు. నెల్లూరు నుంచి రాపూరుకు ప్రస్తుతం రాత్రి పది గంటలకు నడుపుతున్న సూపర్ లగ్జరీ బస్సు స్థానంలో ఎక్స్‌ప్రెస్ సౌకర్యాన్ని కల్పించాలని మరొకరు విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు చేపడతామని డిపో మేనేజర్ మురళీకృష్ణ హామీ ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేక అర్చన

నెల్లూరు(బృందావనం): పొగతోటలోని ఆదిశంకర ధ్యాన మందిరంలో రుద్రాభిషేక అర్చనను భక్తిశ్రద్ధలతో బుధవారం నిర్వహించారు. అనంతపురంలోని జగద్గురు ఆదిశంకర దత్తాత్రేయ మహాసంస్థాన పీఠాధిపతి విద్యానృసింహభారతి హాజరై అనుగ్రహభాషణ చేశారు. శంకరాచార్యులు అద్వైత సిద్ధాంతాన్ని ప్రకటించి ధర్మప్రచారాన్ని చేశారని చెప్పారు. చక్రాల వారి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆనంద్‌కుమార్, సమయానందనాథ స్వామి తదితరులు పాల్గొన్నారు.

13న 'మన సంక్రాంతి.. మన పెద్దల పండగ'

నెల్లూరు(బృందావనం): పప్పులవీధిలోని ఎస్వీఎస్ కల్యాణ మండపంలో మన సంక్రాంతి.. మన పెద్దల పండగ కార్యక్రమాన్ని ఈ నెల 13న ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన టోకెన్లను స్టోన్‌హౌస్‌పేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో బుధవారం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. 600 మంది నిరుపేదలకు నిత్యావసర సామగ్రిని అందజేయనున్నామని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కోట సూర్యనారాయణ, అర్బన్ ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడు పేర్ల సీతారామారావు, కార్యదర్శి బైసాని జ్యోతిప్రసాద్, దేవస్థాన పాలక మండలి చైర్మన్ శ్రీరామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'నైతిక పదాలు' పుస్తకావిష్కరణ

నెల్లూరు(బృందావనం): బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన కవి తిప్పావఝుల నరసింహమూర్తి రచించిన నైతిక పదాలు నానీల పుస్తకాన్ని పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజ హాల్లో పెన్నా రచయితల సంఘ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనానికి 35 మంది కవులు హాజరయ్యారు. రచయిత నరసింహమూర్తి, అరుణ దంపతులు, కవులను సత్కరించారు. కవి పెరుగు రామకృష్ణ, విజిలెన్స్ డీఎస్పీ కొల్లూరు శ్రీనివాసులు, పెరసం అధ్యక్షుడు శ్రీధర్‌బాబు, కవయిత్రి పెళ్లకూరు జయప్రద, నెల్లూరు బాల భవన్ డైరెక్టర్ గోవిందరాజు సుభద్రాదేవి, మోపూరు పెంచలనరసింహం, తోట సులోచన, సుబ్రహ్మణ్యం, మాటేటి రత్నప్రసాద్, ములుగు లక్ష్మీమైథిలి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మనుబోలు: క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడుతాయని నెల్లూరు ఆర్డీఓ మలోల పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలను మనుబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఆర్డీఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గ్రామస్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. యువత ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. తొలుత జాతీయ, క్రీడా పతకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ సమగ్రతను చాటుతూ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. తొలిరోజు 19 జట్లు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్నాయి. మండల ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి, ఎంపీపీ వజ్రమ్మ, సర్పంచ్ కంచి పద్మమ్మ, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, అనమాల ప్రభాకర్‌రెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, గుంజి రమేష్, కోటేశ్వరగౌడ్, ఎంపీడీఓ ప్రసాద్, డీటీ శ్రీకాంత్‌రెడ్డి, ఏఓ రవికుమార్‌రెడ్డి, పీడీ ప్రమీలారాణి తదితరులు పాల్గొన్నారు.


మనుబోలు:క్రీడా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నెల్లూరు ఆర్డీఓ మలోల


మనుబోలు: దేశ సమగ్రతను చాటుతూ విద్యార్థినుల నృత్య ప్రదర్శన


ఇందుకూరుపేటలో షటిల్ పోటీలను ప్రారంభిస్తున్న డీసీఎమ్మెస్ డైరెక్టర్ సురేష్‌రెడ్డి

ఉత్సాహంగా..ఉల్లాసంగా

పొదలకూరు : స్థానిక డీఎన్నార్ జెడ్పీ ఉన్నత పాఠశాల, మహ్మదాపురంలోని డీఎస్సార్ జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానాల్లో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండల ప్రత్యేకాధికారి శోభన్‌బాబు మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రికెట్, వాలీబాల్ , బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు హోరాహోరీగా సాగాయి. ఎంపీడీఓ నగేష్‌కుమారి, ఎంఈఓ శోభనాద్రి, పొదలకూరు సర్పంచ్ చిట్టెమ్మ, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, దుగ్గుంట ఎంపీటీసీ కేతు రామిరెడ్డి, ఎస్కే అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం

తోటపల్లిగూడూరు: గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం-ఆంధ్రా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీపీ ఉప్పల స్వర్ణలత పేర్కొన్నారు. చిన్నచెరుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆడుదాం-ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలను అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్రా దోహదపడుతుందన్నారు. పార్టీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు చెరుకూరు శ్రీనివాసులనాయుడు, ఎంపీడీఓ ప్రత్యూష, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు సీఎం జగన్ ప్రాధాన్యం

ఇందుకూరుపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తున్నారని డీసీఎమ్మెస్ డైరెక్టర్ గునుపాటి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొత్తూరులో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన షటిల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కైలాసం శ్రీనివాసులురెడ్డి, వెంకురెడ్డి, భానుచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా వాలీబాల్ పోటీలు

కొడవలూరు: ఆడుదాం ఆంధ్రా పోటీల్లో భాగంగా నార్తురాజుపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బాలబాలికల వాలీబాల్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో బాలికల విభాగంలో కొత్తవంగల్లు, బాలుర విభాగంలో కొడవలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలల జట్లు విజేతలుగా నిలిచి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. తొలుత ఎంపీడీఓ పీ సుబ్రహ్మణ్యం, ఎంపీపీ జీ జ్యోతి, నాయకులు పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంఈఓలు జీ వసంత కుమారి, ఎస్ అంకయ్య, సర్పంచ్‌లు బీ సుప్రియ, ఎం రంగారెడ్డి, ఎస్ సునీల్‌కుమార్, తలమంచి సొసైటీ చైర్మన్ దేవనబోయిన శివకుమార్, నాయకులు ఎస్ మాణిక్యరావు, జీ సునీల్, పంచాయతీ కార్యదర్శులు డీ సురేష్‌కుమార్, అంకమరాణి, విజయలక్ష్మి, శీనమ్మ, శివకుమార్ పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి కబడ్డీ పోటీలు

ఆడుదాం ఆంధ్రా పోటీల్లో భాగంగా నార్తురాజుపాళెం జెడ్పీ హైస్కూల్‌లో గురువారం మండల స్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పీ సుబ్రహ్మణ్యం బుధవారం తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే పోటీలకు సచివాలయ స్థాయిలో విజేతలుగా నిలిచి మండల స్థాయికి ఎంపికైన కబడ్డీ బాల బాలికల జట్లు పాల్గొనాలని కోరారు.

కోవూరు: గ్రామీణప్రాంత యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్రా దోహదపడుతుందని డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి పేర్కొన్నారు. వేగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీడీఓ శ్రీహరి, మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, చంద్రా, చిరంజీవి, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.


కొడవలూరు: వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ



పొదలకూరులో...


కోవూరు మండలం వేగూరులో..


టీపీగూడూరు: చిన్నచెరుకూరులో..

నేడు మంత్రి కాకాణి పర్యటన

వెంకటాచలం: మండలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గురువారం పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య బుధవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు రామదాసుకండ్రిగ, నాయుడుపాళెం గ్రామాల్లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు.

రీ సర్వే గ్రామసభలకు 23 వినతులు

ఇందుకూరుపేట: జగనన్న భూ హక్కు-భూ రక్ష కార్యక్రమంలో మండలంలోని మైపాడు, పీడీకండ్రిగ గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. రీ సర్వేకు సంబంధించిన సమస్యలపై రైతుల నుంచి వినతులు స్వీకరించగా 23 వినతులు అందాయని డీటీ రవికుమార్ తెలిపారు. మైపాడులో 13, పీడీకండ్రిగలో 10 చొప్పున వినతులు అందాయని, వాటిని వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మండల సర్వేయర్ హరనాథ్, ఆర్‌ఐ జీవన్‌కుమార్, వీఆర్వోలు సుబ్బయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎల్లో మీడియాలో అసత్య కథనాలు తగవు

కోవూరు: ఎల్లో మీడియాలో అసత్య కథనాలను ప్రచురించడం తగదని డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మూడు లక్షల ఎకరాల్లో రైతులు రబీ సాగు చేస్తున్నారని తెలిపారు. ఎరువులు, పురుగు మందులకు ఇబ్బందులు పడకుండా రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో 66వేల టన్నులు యూరియా అవసరం కాగా, ఇప్పటి వరకు 50వేల టన్నుల యూరియాను ఆర్బీకేలు, సొసైటీల ద్వారా రైతులకు పంపిణీ చేశామని వివరించారు. రైతులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే ఎరువుల దుకాణాల యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు సూచించామన్నారు. ఇటీవల జిల్లాలో యూరియా కొరత ఉందని, దానికి కారణంగా బ్లాక్‌లో యూరియాను విక్రయిస్తున్నారని ఎల్లో మీడియా అసత్య కథనాలను ప్రచురిస్తున్నాయని, వాటిని నమ్మొద్దని రైతులకు సూచించారు. ఆయన వెంట మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, చిరంజీవి, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పొదలకూరు : మండలంలోని తాటిపర్తి పంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సర్వేపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్నఓబులేసు బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని వసతులను పరిశీలించి ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. భవనాలు సక్రమంగా లేని చోట్ల కేంద్రాలను ఏర్పాటు చేయాలా..వద్దా అని కిందిస్థాయి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం 284 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి వసతులపై కలెక్టర్‌కు సమగ్ర నివేదిక అందజేస్తామని చెప్పారు. ఎన్నికల అధికారి వెంట తహసీల్దార్ కే వీరవసంతరావు, వీఆర్వోలు, బీఎల్వోలు, గ్రామ పెద్ద పాములూరు లచ్చారెడ్డి, తదితరులు ఉన్నారు.


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న చిన్నఓబులేసు

డేగపూడిలో పొలంబడి

పొదలకూరు : మండలంలోని డేగపూడిలో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏఓ ఏ వాసు రైతులతో కలిసి వరి పంటను క్షేత్ర సందర్శన చేసి సాగు పద్ధతుల్లోని మెళకులను వివరించారు. విత్తన మొలక శాతాన్ని పరీక్షించడం, విత్తనశుద్ధి, నారుమడి, ఎరువులు, నీటి యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీ అశ్రితజెస్సీ, రైతులు పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ వాసు

చెన్నైకు వెళ్లి పింఛన్ అందజేత

ఇందుకూరుపేట: మండలంలోని కాలువమూలకండ్రిగకు చెందిన షేక్ నాగుల్‌బీ అనారోగ్యంతో చెన్నైలోని విజయ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వలంటీర్ కావలి శ్యామ్‌సుందర్ అక్కడికి వెళ్లి బుధవారం పింఛన్ నగదు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి ప్రోత్సాహంతో అనారోగ్య బాధితురాలికి చెన్నైకు వెళ్లి పింఛన్ అందజేసినట్లు వలంటీర్ తెలిపాడు.



గడప గడపకు అయోధ్య అక్షితలు

మనుబోలు: అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీరాముడి అక్షితలను సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పంపిణీ చేశారు. మనుబోలుతో పాటు యాచవరం, పిడూరు, చెర్లోపల్లి, వెంకన్నపాలెం, బద్దెవోలు, పిడూరుపాళెం, కట్టువపల్లి, కొలనకుదురు తదితర గ్రామాల్లో అక్షితలను ఇంటింటికి పంపిణీ చేసినట్లు ఆ ఫౌండేషన్ మండల కన్వీనర్ ఆలూరు రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌కన్వీనర్ ప్రభాకర్, మహిళా కన్వీనర్లు బుజ్జమ్మ, వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

కోవూరు: పడుగుపాడు గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. పడుగుపాడులోని చంద్రమౌళీనగర్ గిరిజన కాలనీలో బుధవారం ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేశారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అహ్మద్, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మన్, రాధాకృష్ణ, వీర రాఘవులు, నాగరాజు, సుధాకర్ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


బ్రోచర్లను అందజేస్తున్న దినేష్‌రెడ్డి

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

• కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

విడవలూరు: ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పార్లపల్లిలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దివంగత సీఎం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించారని గుర్తుచేశారు. ఆయన బాటలోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ నాడు-నేడు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల ద్వారా మన రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రాల్లోనూ ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో 748 ఆస్పత్రులకు మాత్రమే పరిమితమైన ఉచిత ఆరోగ్యశ్రీ సేవలను వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక మానవతా దృక్పథంతో 2,513 ఆస్పత్రులకు విస్తరించారని వివరించారు. వైఎస్సార్ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దే వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. పేదలు ఆర్థికంగా ఎదగాలని 33 సంక్షేమ పథకాలను అమలు చేసి రూ.2,75,000 కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమేనని తెలిపారు. ఎన్నికలు వస్తుండడంతో నాలుగేళ్ల పాటు కనబడని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఇప్పుడు రకరకాల చొక్కాలు వేసుకుని గ్రామాల్లోకి వస్తున్నారన్నారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో, కరోనా ఆపద సమయంలో ప్రజలకు ఎవరు అందుబాటులో ఉన్నారో గుర్తు పెట్టుకోవాలన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు.


ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

సీసీరోడ్ల ప్రారంభం

విడవలూరు: మండలంలోని పార్లపల్లిలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే ప్రసన్న ప్రారంభించారు. ఎంపీ బీద మస్తాన్‌రావు నిధులు రూ.10 లక్షలతో గమళ్లపాళెం, గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.5 లక్షలతో ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో సిమెంట్ రోడ్లను నిర్మించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీపీ వేణుంబాక భవానమ్మ, జెడ్పీటీసీ తుమ్మల లక్షయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీటీసీ దాసరి శైలజ, ఉపసర్పంచ్ మాధవయ్య, నాయకులు కొండూరి వెంకటసుబ్బారెడ్డి, మురళీరెడ్డి, సురేంద్రరెడ్డి, తిరుపతయ్య, శ్రీనివాసులు, పోలయ్య, తిక్కవరపు జనార్ధన్‌రెడ్డి, నిమ్మల మోహన్, మడపర్తి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


శిలఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న

అంగన్‌వాడీలకు నోటీసులు



మనుబోలు: పది రోజుల్లోగా విధుల్లో చేరాలని అంగన్‌వాడీలకు ప్రభుత్వం జారీ చేసిన నోటీసులను వీఆర్వోలు అంగన్‌వాడీలకు బుధవారం అందజేశారు. మండలంలోని 42 అంగన్‌వాడీ, 8 మినీఅంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం జారీ చేసిన నోటీసులను అంగన్‌వాడీ కేంద్రాల్లో అంటించినట్లు వీఆర్వోలు తెలిపారు.

నేత్రదానం


మల్లికార్జున (ఫైల్)

విడవలూరు: మండంలోని ముదివర్తి మజరా చెలికలకు చెందిన తుమ్మల మల్లికార్జున (50) బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన నేత్రాలను కుటుంబ సభ్యుల కోరిక మేరకు మనసేవా సంస్థ చైర్మన్ దేవళ్ల శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు మాడరన్ ఐ ఆస్పత్రి వారికి దానం చేయడం జరిగింది. నేత్రాలను ఐ టెక్నీషియన్ నాగేశ్వరరావు, వేణు సేకరించారు.

ప్రభుత్వ కళాశాలల్లో విలువలతో కూడిన విద్య

కోవూరు: ప్రభుత్వ కళాశాలల్లో విలువలతో కూడిన విద్యనందిస్తున్నామని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి కే మధుబాబు పేర్కొన్నారు. కోవూరులోని టీఎన్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సికింధర్ అధ్యక్షతన 52వ వార్షిక వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీవీఈఓ కే మధుబాబు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ కళాశాలలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు రూ.25 వేలు నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సీనియర్ అధ్యాపకులు వీ రాజ్యలక్ష్మి, ఇతర జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు శ్రీనివాసులరెడ్డి, దీనదయాల్, శ్రీనివాసులు, లక్ష్మీప్రసన్న, గురవయ్య, కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీవీఈఓ మధుబాబు

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు సర్టిఫికెట్ల ప్రదానం

పొదలకూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ బుధవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో పాల్గొని సేవలందించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. తొలుత రంగువల్లులు, వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్డీ నాహిత్ పాల్గొన్నారు.

